క్లుప్తంగా

పని ఒత్తిడి సరికాదు

ఒంగోలు అర్బన్: అతి తక్కువ వేతనానికి పనిచేసే వీఆర్ఏలపై అధికారులు తీవ్రమైన పని ఒత్తిడి మోపడం సరికాదని ఆ సంఘ రాష్ట్ర అధ్యక్షులు గరికపాటి బ్రహ్మయ్య అన్నారు. మంగళవారం జిల్లాకు వచ్చిన ఆయన పలు మండలాల్లో తిరిగి వీఆర్ఏల సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఒంగోలులో మీడియాతో మాట్లాడుతూ పార్ట్ టైమ్ ఉద్యోగులైన వీఆర్ఏలకు 24 గంటల పాటు నైట్ వాచ్‌మెన్‌గా, అటెండర్‌గా పనులు చేయించడం బాధాకరమన్నారు. రాష్ట్ర జనరల్ సెక్రటరీ సీతారాముడు, జిల్లా సంఘ నాయకులున్నారు.

మాల మహానాడు మండల అధ్యక్షునిగా కోటేశ్వరరావు

కొత్తపట్నం: మండల మాల మహానాడు అధ్యక్షుడుగా మేకతోటి కోటేశ్వరరావును ఏకాగ్రీవంగా ఎన్నుకున్నారు. ఒంగోలులో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ భవనంలో కొత్తపట్నం మండలంలో ఉన్న 15 పంచాయతీల మాలల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం మంగళవారం ఏర్పాటు చేశారు. మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు బిళ్లా వసంతరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కసుకుర్తి శ్రీను, కట్ల శాంతిరావు, బత్తుల అభి, నాని, యోహాను, బత్తుల స్వాతి తదితరులు పాల్గొన్నారు.

ఇసుక తరలిస్తే క్రిమినల్ కేసులు

కొత్తపట్నం: వికలాంగులకు ఇచ్చిన ఇళ్ల స్థలాల్లో అక్రమ ఇసుకను తరలిస్తున్నారని గత సోమవారం జరిగిన స్పందనలో వారు కొత్తపట్నం తహసీల్దార్ కార్యాలయం ఎదురు ధర్నా నిర్వహించారు. ఇసుకను అక్రమ రవాణ కాపాడుతామని, హెచ్చరిక బోర్డులు పెడతామని, వీఆర్వో, కానిస్టేబుల్‌ను అక్కడే ఉంచుతామని తహసీల్దార్ బీవీ రమణారావు హామీ ఇచ్చారు. వెంటనే పాదర్తి రెవెన్యూ పరిధిలో ఉన్న సర్వే నెంబర్ 465ఏలో వికలాంగులకు ఇచ్చిన ఇళ్ల స్థలంలో ఇసుకను తరలిస్తే క్రిమినల్ కేసులు పెడతామని మంగళవారం హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. ఇళ్ల ప్లాట్లలో ఇసుకను తరలించకుండా అరికట్టారు.

కొనసాగుతున్న లలిత సహస్ర పారాయణ



లలితా సహస్ర నామపారాయణం చేస్తున్న భక్తులు

మద్దిపాడు: మండలంలోని మల్లవరంలో వేంచేసిన శ్రీ బ్రాహ్మణ అంకమాంబ, శ్రీ ఏకవిశంతి ముఖేశ్వరస్వామి సహిత కాశీ అన్నపూర్ణాదేవి ఆలయ ప్రాంగణంలో జూన్ 4వ తేదీ వరకు శ్రీలలిత సహస్ర నామ పారాయణ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అన్నపూర్ణేశ్వరి అమ్మవారి పసుపు, బొట్టు, మంగళ ద్రవ్యాలు పంచనున్నట్లు చెప్పారు.

ప్రతిభా పురస్కారాలకు విశేష స్పందన

ఒంగోలు: మాస్టర్ మైండ్స్ ప్రతిభా పురస్కారాలకు విశేష స్పందన లభించింది. స్థానిక కాపు కల్యాణమండపంలో ఈ కార్యక్రమం మంగళవారం రాత్రి జరిగింది. పదో తరగతిలో 550కి పైగా మార్కులు వచ్చిన విద్యార్థులు, ఐసీఎస్ఈలో 450కిపైగా మార్కులు వచ్చిన విద్యార్థులకు జ్ఞాపిక, ప్రశంసపత్రం, నగదు బహుమతిని మాస్టర్ మైండ్స్ ప్రతినిధులు జోసెఫ్ వినయ్ కుమార్, వీరాంజనేయులు అందించారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

చీమకుర్తి: పేర్నమిట్ట 42వ డివిజన్‌లోని దద్దాల అశోక్‌కు స్థానిక కార్పొరేటర్ నూకతోటి మస్తానమ్మ, ఈశ్వరరావు చేతుల మీదుగా మంగళవారం రూ.1.25 లక్షల చెక్కు అందించారు. అనారోగ్యంతో బాధపడుతున్న అశోక్‌కు వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి చెక్కు మంజూరు కావడంతో అందించారు.

వలంటీర్లకు సత్కారం



సేవామిత్ర అవార్డులతో వలంటీర్లను సత్కరిస్తున్న నాయకులు

చీమకుర్తి: సంతనూతలపాడు మండలం గుమ్మనంపాడు గ్రామంలో 12 మంది వలంటీర్లను సేవా మిత్ర అవార్డులతో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి చేతుల మీదుగా మంగళవారం సత్కరించారు. వారు చేసిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. సర్పంచ్ షేక్ పాత్సా సాహెబ్, సొసైటీ ప్రెసిడెంట్ బి.శివరామయ్య, ఎంపీపీ బి.విజయ, జెడ్పీటీసీ సభ్యురాలు దుంపా రమణమ్మ, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

రెండో రోజూ మొరాయించిన సర్వర్లు

ఒంగోలు సబర్బన్: జిల్లాలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు మంగళవారం కూడా జనాలు పోటెత్తడంతో సర్వర్లు మొరాయించాయి. రెండు రోజులుగా ఇదే పరిస్థితి నెలకొనటంతో రాష్ట్ర ఉన్నతాధికారులు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారు.

సీఎం చేతుల మీదుగా ఇళ్ల పట్టాలు



19వ డివిజన్‌లో కేకు కట్ చేస్తున్న ఎమ్మెల్యే, మాజీమంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, మేయర్ గంగాడ సుజాత, ఒడా చైర్మన్ మీనాకుమారి



5వ డివిజన్‌లో మహిళలతో మాట్లాడుతున్న బాలినేని

ఒంగోలు సబర్బన్: నగరంలోని ఇళ్లు లేని నిరుపేదలు 25 వేల మందికి జూలైలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేతుల మీదుగా ఇళ్ల పట్టాలు ఇచ్చే కార్యక్రమం వేగంగా జరుగుతోందని మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస రెడ్డి ప్రజలకు భరోసా ఇచ్చారు. ఒంగోలు నగరంలోని 19వ డివిజన్‌లోని హౌసింగ్ బోర్డులో మంగళవారం రూ. 2.07 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు భూమి పూజలు, ప్రారంభోత్సవాలు చేపట్టారు. తొలుత 19వ డివిజన్ వైఎస్సార్‌సీపీ కార్పొరేటర్ ఈదర సురేష్ బాబు (చిన్నారి) ఆధ్వర్యంలో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బాధ్యతలు చేపట్టి నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. బాలినేని మాట్లాడుతూ టీడీపీ నాయకులు ఎన్ని అడ్డంకులు, అవాంతరాలు పెట్టిన పేదలకు ఇచ్చే ఇళ్ళ పట్టాల కార్యక్రమం ఆగదన్నారు. యరజర్ల వద్ద 25 వేల మందికి ఇళ్ళ పట్టాలు ఇవ్వాలని చూస్తే కోర్టుకు వెళ్ళి టీడీపీ మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ ఆపేయించాడని ధ్వజమెత్తారు. ఇప్పుడు అగ్రహారం-కొప్పోలు ప్రాంతాల్లోనే నిరుపేదలకు ఇళ్ళ పట్టాలు ఇచ్చేవిధంగా కార్యాచరణ చేపట్టామన్నారు. రూ. 340 కోట్లతో నిర్మించతలపెట్టిన మంచినీటి పథకం టెండర్లు కూడా పూర్తయ్యాయన్నారు. హౌసింగ్ బోర్డులో రూ. 1.15 కోట్లతో పార్కు అభివృద్ధి చేస్తున్నామని, అదనంగా మరో రూ. 15 లక్షలు వెచ్చించి జిమ్ కూడా ఏర్పాటు చేయాలని నగర కమిషనర్‌ను ఆదేశించామన్నారు. దక్షిణ బైపాస్ రోడ్డు కనెక్టివిటీ కోసం రెండు కల్వర్టు నిర్మాణం కూడా చేపట్టామని వెల్లడించారు. మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ ఒంగోలు నగరాన్ని అభివృద్ధి చేయటానికి మన వాసన్న ఎంతగానో తపన పడుతున్నాడని కీర్తించారు.

వైఎస్సార్‌సీపీ నాయకులు పలగాని రామసుబ్బారెడ్డి మోడల్ టౌన్‌లో అప్రోచ్ రోడ్డులు, రోడ్డులకు నేమ్ బోర్డులు ఏర్పాటు చేయాలని బాలినేనిని కోరారు. ఒనుడా చైర్మన్ సింగరాజు మీనా కుమారి వెంకట్రావు, కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావు ప్రసంగించారు. డిప్యూటీ మేయర్ వేమూరి సూర్యనారాయణ, కార్పొరేటర్లు చింతపల్లి గోపీచంద్, గిరిజా శంకర్ శాండిల్య, యనమల నాగరాజు, తాడి కృష్ణలత, నాయకులు పసుపులేటి శ్రీనివాసులు, తన్నీరు నాగేశ్వరరావు, 19వ డివిజన్ అధ్యక్షుడు రాజేష్, పి.కరుణాకర్, శౌరీలు, అల్ ఫ్రెడ్, గురవయ్య, రమేష్, కోటేశ్వరరావుతో పాటు పలువురు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే లక్ష్యం

ఒంగోలు సబర్బన్: ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఒంగోలు ఎమ్మెల్యే, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస రెడ్డి చెప్పారు. ఒంగోలు నగరంలోని 5 వ డివిజన్‌లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. గోపాల్ నగర్ ఒకటో వార్డు సచివాలయం పరిధిలోని గోపాల్ నగర్ ఒకటి, రెండో లైన్ ఎక్స్‌టెన్షన్ నుంచి చేపట్టారు. నగర మేయర్ గంగాడ సుజాత, కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావు, ఎంఈ కె.మాల్యాద్రి, 5వ డివిజన్ కార్పొరేటర్ ఎందేటి పద్మావతి రంగారావు, వైఎస్సార్‌సీపీ నాయకులు కఠారి శంకర్, నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ ధరణికోట, ఒంగోలు ఏఎంసీ చైర్మన్ కొఠారి రామచంద్రరావు, మహిళా విభాగం జిల్లా పార్టీ అధ్యక్షురాలు తమ్మినేని మాధవి, కార్పొరేటర్లు చల్లా తిరుమలరావు, తాడి కృష్ణలత, నాగం వెంకట శేషయ్య, ట్రేడ్ యూనియన్ నాయకులు పుచ్చకాయల గోవర్ధన్ రెడ్డి, క్రాంతికుమార్, గోలి తిరుపతి రావు, బైరెడ్డి అరుణ, తూము పద్మ, బొమ్మినేని మురళి, 5వ డివిజన్ అధ్యక్షుడు సి.హెచ్.సత్య నారాయణ రెడ్డి, జమ్ము శ్రీకాంత్, తాళ్ళపాలెం శ్రీను (కొల్లూరు), వాకా తిరుమల, పి.మోహన్ రావు, బొట్ల సుబ్బారావు, ఆసోది విజయలక్ష్మి, ఎస్‌కే.ఖుద్దూస్, రామిశెట్టి హరి, ఆవుల సురేంద్ర, గొల్లపోలు కృష్ణ, జాజుల కృష్ణ, రావులపల్లి శ్రీకాంత్, కఠారి సురేష్, మిరియం సుబ్బులు, గఫూర్, మూసుబ్, దాసరి అమ్మన్న, మద్దసాని సుబ్బారావు, మిరియం వెంకటేశ్వర్లు, కె.నివాస్, బొడ్డు సుబ్బులు, వేమవరపు సుబ్బారావు పాల్గొన్నారు.

జగనన్న సంక్షేమానికి నాలుగేళ్లు



చీమకుర్తిలో బైకు ర్యాలీలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి

చీమకుర్తి: ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించి మంగళవారానికి నాలుగేళ్ళు కావడం సంతోషంగా ఉందని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ అన్నారు. ఆమె కుమారుడు, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డితో ఎస్ఎస్‌పీ కాలనీలోని దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేకును కట్‌చేసి అందరికీ పంచిపెట్టారు. వారు మాట్లాడుతూ సీఎంగా జగన్ మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు నాలుగేళ్ళు పూర్తికావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఎస్ఎస్‌పీ కాలనీ నుంచి మెయిన్‌రోడ్డు మీదుగా మోటర్‌సైకిళ్ళపై బూచేపల్లి శివప్రసాదరెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ జెండాలను పట్టుకొని ఉత్సాహంగా ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ చల్లా అంకులు, ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ సభ్యులు వేమా శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ క్రిష్టిపాటి శేఖరరెడ్డి, రూరల్ మండల కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు, మున్సిపల్ వైస్ చైర్మన్ బాపతు వెంకటరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్‌లు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగన్‌మోహన్ రెడ్డి పాలనపై సంతృప్తి

ఒంగోలు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలన పట్ల ప్రజల్లో సంతృప్తి పెరిగిందని రాష్ట్ర మాజీమంత్రి, వైఎస్సార్‌సీపీ నాయకుడు శిద్దా రాఘవరావు మంగళవారం పేర్కొన్నారు. జగన్‌మోహన్ రెడ్డి పాలన నాలుగు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సీఎంకు అభినందనలు తెలిపారు. 2019 ఎన్నికలకు ముందు ప్రకటించిన మ్యానిఫెస్టోలో పేర్కొన్న హామీలను దాదాపుగా నాలుగేళ్లలో అమలు చేసిన జగన్ చరిత్ర సృష్టించారని కొనియాడారు. 17 మంది బీసీ, ఎస్సీ, ఎస్టీలకు ఎంఎల్సీలుగా అవకాశం కల్పించారని, 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేసి బీసీలకు సమ న్యాయం దక్కేలా చర్యలు చేపట్టారన్నారు. చంద్రబాబులా మాటలు చెప్పి కాలం గడిపే వ్యక్తి జగన్ కాదని, చేతల మనిషి అంటూ కొనియాడారు.

సంతనూతపాడులో వైఎస్సార్ సీపీ వేడుకలు

చీమకుర్తి: ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టి నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గుమ్మనంపాడులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం కేక్ కట్‌చేసి వేడుకలను నిర్వహించారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి, ఎంపీపీ బి.విజయ, జెడ్పీటీసీ సభ్యురాలు దుంపా రమణమ్మ, స్థానిక సర్పంచ్ షేక్ పాత్సా సాహెబ్, సొసైటీ ప్రెసిడెంట్‌లు దుంపా యలమందారెడ్డి, బి.శివరామయ్యతో పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ప్రజారంజకంగా జగన్ నాలుగేళ్ల పాలన

మద్దిపాడు: పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటు పడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజారంజకం పాలన నాలుగేళ్లు పూర్తి చేసుకున్నారని మద్దిపాడు ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి, మండల పార్టీ కన్వీనర్ మండవ అప్పారావు పేర్కొన్నారు. స్థానిక ఎంపీపీ కార్యాలయం ఎదుట మంగళవారం పార్టీ నాయకులు అభిమానుల మధ్య కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. మద్దిపాడు పీహెచ్‌సీలో రోగులకు బ్రెడ్లు పంపిణీ చేశారు. సర్పంచ్‌లు కొప్పోలు ఆంజనేయులు, తిప్పారెడ్డి కోటిరెడ్డి, ఎంపీటీసీలు బొమ్మల దేవదాసు, పైనం ప్రభాకర్, గట్టినేని అయ్యన్న, మోర బోయిన సంజీవరావు,గుద్దపాతల రవి, మజీద్, మూసా, మేకల కృష్ణారెడ్డి, బాలచంద్రమౌళి, పోతినేని శ్రీనివాసరావు, ఆంజనేయులు, రాయపాటి రమేష్ బత్తుల శ్రీనివాసరావు, సన్నపురెడ్డి రమణమ్మ, రావూరి వెంకటేశ్వర్లు, రావూరి ప్రసన్న, అశోక్‌రెడ్డి, పాల్గొన్నారు.



నాగులుప్పలపాడు లో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ, నాయకులు

నాగులుప్పలపాడు: జనం, జగం మెచ్చిన పాలనను ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అందిస్తున్నారని ఎంపీపీ నలమలపు అంజమ్మ కృష్ణారెడ్డి, పార్టీ మండల కన్వీనర్ పోలవరపు శ్రీమన్నారాయణ అన్నారు. ప్రజా పాలనకు 4 ఏళ్లు పూర్తయిన సందర్భంగా నాగులుప్పలపాడు మండల పరిషత్ కార్యాలయం నుంచి వైఎస్సార్ విగ్రహం వరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు మోటారు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. పూలమాలలతో నివాళులర్పించిన అనంతరం కేక్ కట్ చేశారు. నిడమానూరు గ్రామంలో రైతు భరోసా కేంద్రం వద్ద పార్టీ సీనియర్ నాయకులు పులిచర్ల పరంధామి రెడ్డి, సర్పంచ్ వడ్డిముక్కల శ్రీను ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. నలమలపు కృష్ణారెడ్డి, కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్లు కంచర్ల సుధాకర్, కొలకలూరి విజయ్ కుమార్, పేరాల చెన్నకేశవులు, పోలినేని కోటేశ్వరరావు, వైస్ ఎంపీపీలు కన్నారాధ, మల్లెల జాన్సన్, ఘట్టమనేని అశోక్, శీలం సురేష్, వడ్డిముక్కల శ్రీను, ఎంపీటీసీలు పాద పవన్, మున్నంగి వెంకట్రావు, తొకల శ్రీను, మద్దిసాని నాగేశ్వరరావు, బత్తుల కొండయ్య, గంద్ర రమణారెడ్డి, బాలకృష్ణ, ధాకా అంజిరెడ్డి, త్రినాథ్ రెడ్డి, రాముడు, వెంకటేశ్వర్లు, అశోక్ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



గుమ్మనంపాడులో కేక్ కట్ చేస్తున్న దుంపా చెంచిరెడ్డి



మద్దిపాడు: కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డితో మండల పార్టీ అధ్యక్షుడు మండవ అప్పారావు

సివిల్స్‌కు ఎంపికైన వినూత్నకు అభినందనలు



వినూత్నకు అభినందనలు తెలుపుతున్న ఎమ్మెల్యే, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి



అభినందనలు తెలుపుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్

ఒంగోలు అర్బన్: జాతీయ స్థాయిలో సివిల్స్‌కు ఎంపికైన ఒంగోలు చెందిన యువతి బి. వినూత్న మంగళవారం ప్రకాశం భవనంలో కలెక్టర్ దినేష్ కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. తనకు 426వ ర్యాంక్ వచ్చిందని వివరించారు. కలెక్టర్ ఆమెను అభినందించారు. వినూత్న తల్లిదండ్రులు సుభాషిణి, రవి, మేనమామ రవీంద్రనాధ్ ఠాగూర్, ఇతర కుటుంబ సభ్యులు, పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

బాలినేని ఆశీర్వచనం

ఒంగోలు: ఇటీవల సివిల్స్ పరీక్షలు రాసి ఐఏఎస్‌కు ఎంపికైన బొల్లిపల్లి వినూత్న మంగళవారం స్థానిక శాసన సభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డిని ఆయన నివాసంలో కలుసుకున్నారు. ఈ సందర్భంగా వినూత్నను బాలినేని శ్రీనివాసరెడ్డి ఆశీర్వదించి ఉన్నత స్థానానికి చేరుకోవాలన్నారు.

సమగ్ర భూ సర్వే



ఏబీఎం కాలేజీలో డ్రోన్ ద్వారా చేస్తున్న రీ సర్వేను పరిశీలిస్తున్న కమిషనర్ వెంకటేశ్వరరావు

ఒంగోలు సబర్బన్: వైఎస్సార్-జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకంలో భూమికి కచ్చితత్వమైన భూ సర్వే చేపడుతున్నామని ఒంగోలు నగర కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. స్థానిక ఏబీఎం కాలేజీ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న డ్రోన్‌ల ద్వారా నిర్వహిస్తున్న భూ రీ సర్వేను ఆయన మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ భూ హక్కు, భూ రక్ష పథకంలో భూమి కొలతలను కచ్చితంగా నిర్ధారిస్తుందన్నారు. ఎం.ఎస్. బ్రావి సర్వీసెస్ లిమిటెడ్ సంస్థ నిర్వహిస్తున్న సర్వేకు సంబంధించిన వివరాలను కూడా అడిగి తెలుసుకున్నారు. అలాగే త్రోవగుంటలో పిచ్చి మొక్కలను తొలగించాలని ఆదేశించారు. నగర శివారు ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా సరఫరా అవుతున్న మంచినీటి సరఫరా పర్యవేక్షించారు.

అనుమతిలేకుండా ఫ్లెక్సీలు వేస్తే చర్యలు

ఒంగోలు సబర్బన్: అనుమతి లేకుండా ఒంగోలు నగరంలో ఫ్లెక్సీలు వేసినా, ప్రదర్శించినా చర్యలు తీసుకుంటామని నగర కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావు హెచ్చరించారు. స్థానిక ఆయన చాంబర్‌లో మంగళవారం పట్టణ ప్రణాళికా విభాగం, ఫ్లెక్సీ తయారీదారులు, ప్రకటన ఏజెన్సీల నిర్వాహకులతో సమీక్ష నిర్వహించారు. అనుమతి లేకుండా ప్రదర్శిస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు.

నేడు రావాల్సిన నీళ్లు రేపు వస్తాయి..

పంప్ హౌస్‌లో విద్యుత్ అంతరాయం కలిగింది. దీనివల్ల ఈ నెల 31వ తేదీన రావాల్సిన ప్రాంతాల్లోని వారికి జూన్ ఒకటో తేదీన విడుదల చేస్తామని కమిషనర్ తెలిపారు.

శాఖల పనితీరు బాగుండాలి



విద్యాశాఖపై సమీక్ష చేస్తున్న ఎంపీపీ

నాగులుప్పలపాడు: ప్రభుత్వం చేసే అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయా శాఖల పనితీరు బాగుండాలని ఎంపీపీ నలమలపు అంజమ్మ కృష్ణారెడ్డి తెలిపారు. తన అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ మాట్లాడారు. రాబోవు విద్యా సంవత్సరంలో నాడు-నేడు పాఠశాల పనులు, పిల్లల అడ్మిషన్‌లపై తెలుసుకున్నారు. కండ్లగుంట, ఉప్పుగుండూరులో విద్యుత్ లైన్ల సమస్యను పల్లెర్ల అంజిరెడ్డి, ఎంపీపీ దృష్టికి తీసుకొచ్చారు. ఏఎంసీ చైర్మన్ మారెళ్ళ బంగారు బాబు, ఎంపీడీవో రాఘవేంద్ర, ఈవోపీఆర్డీ ఏవీ కుమారి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.

ల్యాపరోస్కోపిక్‌తో అన్నవాహిక ఆపరేషన్



మాట్లాడుతున్న డాక్టర్లు (ఫైల్)

ఒంగోలు అర్బన్: అత్యాధునిక అడ్వాన్స్ ల్యాపరోస్కోపిక్ పద్ధతిలో మూసుకుపోయిన అన్నవాహికకు విజయవంతంగా ఆపరేషన్ నిర్వహించినట్లు ఉపాస్ సూపర్ స్పెషాలిటీ వైద్యులు ఓ ప్రకటనలో వెల్లడించారు. ఎకలేషియా కార్డియో మయోటమీతో.. కడుపులోకి వెళ్లే అన్నవాహిక మూసుకుపోయి ఆహారం తీసుకున్నపుడు లోపలి వెళ్లకుండా వాంతుల ద్వారా బయటకు వచ్చే వ్యాధి ఇదని చెప్పారు. ఇలాంటి ఓ రోగికి వైద్య పరీక్షలు నిర్వహించి ల్యాపరోస్కోపిక్ సర్జన్ డాక్టర్ ఉప్పల పాటి శ్రీనివాసరావు బృందంతో శస్త్ర చికిత్సను విజయవంతంగా చేసినట్లు తెలిపారు. డాక్టర్లు అనపర్తి శ్రీనివాసరావు, ఉమాపతి చౌదరి, ప్రకాష్ చవల, అనిల్‌కుమార్, శ్రీనివాసరావు, చివుకుల శ్రీధర్ తదితరులున్నారు.

మెరుగైన సేవలు అందించాలి



డీపీఓకు అభినందనలు తెలుపుతున్న కార్యదర్శులు

ఒంగోలు అర్బన్: సచివాలయాల్లో గ్రేడ్ 5, గ్రేడ్ 6 పంచాయతీ కార్యదర్శులుగా పనిచేస్తూ ప్రొబేషన్ డిక్లయిర్ అయ్యి రెగ్యులర్ పే స్కేల్‌లోకి వచ్చిన వారు మరింత ఉత్సాహంగా ప్రజలకు సేవలు అందించాలని డీపీఓ నారాయణ రెడ్డి అన్నారు. మంగళవారం ప్రొబెషన్ డిక్లయిర్ అయిన పంచాయతీ కార్యదర్శులను కలిసి శాలువ, పుష్ప గుచ్చాలతో అభినందించారు. డీపీఓ మాట్లాడుతూ కలెక్టర్ దినేష్‌కుమార్ అనుమతితో అర్హులైన పంచాయతీ కార్యదర్శులకు ప్రొబేషన్ డిక్లరేషన్ చేశారన్నారు. గ్రేడ్ 5 పంచాయతీ కార్యదర్శులు 30 మంది, గ్రేడ్-6 పంచాయతీ కార్యదర్శులు 88 మందికి ప్రొబేషన్ డిక్లరేషన్ చేశామన్నారు. వీరికి పే స్కేల్ ప్రకారం వేతనాలు అందుతాయని తెలిపారు. అంతేకాకుండా ఏపీపీఎస్సీ 2014 గ్రూప్ 3 పరీక్షల్లో ఉత్తీర్ణులై శాఖాపరమైన పరీక్షల్లో ఉత్తీర్ణత పొందని 22 మంది ప్రస్తుతం శాఖ పరమైన పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించడంతో వారికి ప్రొబేషన్ డిక్లరేషన్ చేశామన్నారు. ఏఓ ఎస్. శివప్రసాద్ పాల్గొన్నారు.

ఇ-స్టాంపింగ్‌పై అవగాహన పెంచుకోండి

ఒంగోలు సబర్బన్: ఇ-స్టాంపింగ్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ జిల్లా రిజిస్ట్రార్ జి.శ్రీరామ్ కుమార్ పేర్కొన్నారు. స్థానిక ప్రకాశం భవన్‌లోని స్పందన హాలులో మంగళవారం జిల్లాలోని స్టాంప్ వెండర్లకు, నూతనంగా ది-స్టాంపింగ్ కోసం లైసెన్స్ పొందేందుకు ఔత్సాహికులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఇ-స్టాంపింగ్ నిర్వాహకులు అయిన స్టాక్ హోల్డింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్‌కు చెందిన ఏరియా మేనేజర్లు టి.సాంబశివారెడ్డి, లోకేష్ చౌదరి హాజరై అవగాహన కల్పించారు. బుధవారం నుంచే ఇ-స్టాంపింగ్ కోసం లైసెన్స్‌లు ఇవ్వటానికి నిర్ణయించామన్నారు.



ఊరచెరువు రోడ్డులో రోడ్డుపై నిలచిన వర్షపునీరు



ఈదురు గాలికి వైయస్సార్ సీపీ కార్యాలయం వద్ద కూలిన టెంట్

భారీ వర్షంతో ఇటుక బట్టీలకు నష్టం



వర్షం పడుతున్న దృశ్యం

ఒంగోలు రూరల్: రూరల్‌లోని అన్ని గ్రామాల్లో మంగళవారం మధ్యాహ్నం ఎడతెరిపి లేకుండా భారీ వర్షం కురిసింది. 12 గంటలకు చిరుగాలులతో ప్రారంభమైన ఈ వర్షం చివరకు భారీ వర్షంగా మారి వేసవిలో విలవిలలాడుతున్న ప్రజానికానికి ఊరటనిచ్చింది. రోహిణి కార్తెలో పడిన ఈ వర్షంతో గణనీయంగా ఉష్ణోగ్రతలు తగ్గే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ వర్షం రాకతో ఇటుకబట్టి పరిశ్రమలు యజమానులు దెబ్బతిన్నారు. కల్లాలో ఉన్న రాయి పూర్తిగా తడిచిపోయి నీళ్ళలో నానుతోంది. లక్షలాది రాళ్లు మట్టిముద్దగా మారిపోయాయి. ఇటుక కార్మికుల పాకలు, షెడ్‌లు గాలికి, వర్షానికి కొన్ని కూలిపోయాయి.